# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు







సోమవారం 30 అక్టోబర్ 2023 పేజీలు : 6


## జగనాసుర చీకటి పాలనను అంతమొందించాలి

5

▶▶ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం




కళ్ళకు దంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## గుడ్డి ప్రభుత్వం... కళ్లు తెరిపించాలి

- ▶▶ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- ▶▶ అరాచకానికి నిలయంగా..
- ▶▶ అక్రమాలకు ఆలవాలంగా..
- ▶▶ కక్షసాధింపుతో.. కుట్రలతో.. ప్రశ్నించిన గొంతు నొక్కుతూ.. ప్రతిఘటిస్తే కటకటాల్లోకి నెడుతూ..
- ▶▶ ప్రతి వారిని అణగదొక్కుతూ..
- ▶▶ కళ్లుండీ చూడని అంధులయ్యారు పాలకులు.
- ▶▶ వారి కళ్లు తెరిపిద్దాం.. నిజాన్ని గెలిపిద్దామంటూ
- ▶▶ ఆదివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే పాశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు, తెదేపా శ్రేణులు మధ్య నిరసన గళం వినిపించారు.

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైకాపా సాగిస్తున్న గుడ్డి పాలన నుంచి ముఖ్యమంత్రి జగన్మోప ానెడ్డి కళ్లు తెరవాలని.అది కారాన్ని అడ్డు పెట్టుకుని అక్రమాలకు తెరలేపి అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభు త్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓటుతో తరిమికొడదా మని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. న్యాయం గెలవాలని. ప్రభుత్వం కళ్లు తెరవాలని నినాదాలు చేస్తూ ఆదివారం రాత్రి తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేప ట్టారు. రాష్ట్ర ప్రభుత్వం

..మిగతా 2 లో




కళ్ళకు దంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ,కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

# నిజం.. గెలుస్తుంది



## వైకాపా ఇంటికెళ్తుంది

- ▶▶ నిజం గెలవాలి..బాబు సంకెళ్లు బద్దలు కావాలి.
- ▶▶ అరాచక వైసీపీకి త్వరలో చరమగీతం ▶▶ 2024లో టీడీపీ అఖండ విజయం తథ్యం
- ▶▶ నెల్లూరులో అభివృద్ధి ప్రదాతకు, ఒక రౌడీకి మధ్య పోటీ
- ▶▶ నెల్లూరు 16వ డివిజన్‌లో పర్యటించిన మాజీ మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- ▶▶ అడుగడుగునా ఘన స్వాగతం పలికిన ప్రజలు

2

అధికారం, డబ్బు బలం జగన్మో హన్రెడ్డి ఉంటే ప్రజాబలం చంద్రబాబు నాయుడుకు ఉందని, ఎక్క ఆయన ఉంటే తమ వైకాపా పార్టీ అడ్రెస్ లేకుండా పోతుందనే భయంతో అక్రమంగా జైల్లో పెట్టించారని మాజీ మంత్రి నారాయణ అన్నారు.జగన్మోహన్రెడ్డి ఫ్యాక్షనిస్టు, సైకో అని, స్కిల్ డెవలప్ మెంట్ కేసు ఒక బూటకమని ఆయన అన్నారు. ధర్మం, న్యాయం గెలుస్తుందని, స్వచ్ఛ మైన కడిగిన ఆణిముత్యంలా చంద్రబాబు బయటకు వస్తార ని, ప్రజలు గెలవాలి అంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు నిజం గెలవాలని, టీడీపీ అధినేతచంద్రబాబుకు వేసిన సంకెళ్లు బద్దలు కావాలని ఆది వారం రాత్రి 7గంటలకు మాజీ మంత్రి పి.నారాయణ ప్రజలు, నాయకులు కార్యకర్తలు అభిమాన ులు నడుమ కళ్లకు గంతలు కట్టుకుని వచ్చి నిరసనలు తెలిపారు. జగనాసురుడికి కనువిప్పు కలి గేలా నిరసన నిర్వహించాలని, నిజం గెలవాలని నినాదాలు చేయాలని కోరారు. ప్రజలు ఆందోళనలతోనైనా ప్రభుత్వంలో చలనం రావాలని కోరారు.

- ▶▶ చెన్నైలో వింత జ్వరంతో బాధపడుతున్న పొదలకూరు వాసి!
- ▶▶ ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు
- ▶▶ డాక్టర్లకు సైతం అర్థం హేమచరణ్ ఆరోగ్య పరిస్థితి

2

## సోదరుని ఆరోగ్యం కోసం జోలే పట్టిన.. చెల్లెళ్లు!



ప్రజాప్రశ్న సోమవారం 30 అక్టోబర్ 2023

# నిజం గెలుస్తుంది : నారాయణ

**16వ డివిజన్లో కళ్ళకు గంతులు కట్టుకొని "కళ్ళు తెరిపిద్దాం" కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నేతలు.ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి పొంగూరు నారాయణ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి..కుట్ర పూరితంగానే చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేశారు అంటూ సీఎం జగన్కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు.14 నెలలు జైల్లో చెప్పకూడు తిన్న జగన్మోహన్ రెడ్డికి మరోసారి చిప్పకూడు తినిపిస్తామని మాజీ మంత్రి నారాయణ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.**





**నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని 16వ డివిజన్లో మాజీ మంత్రి నారాయణ , టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. డివిజన్లోని గుర్రాలమడుగుసంఘంలో అడుగడుగునా వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ప్రజలందరినీ వారిద్దరు ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడుగుతూ ముందుకు కదిలారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు వారికి ఏకరువుపెట్టకున్నారు. పెరిగిన ధరలతో అల్లాడుతున్నామని నారాయణ, కోటంరెడ్డిల ఎదుట ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విపరీతంగా పెరిగిన ధరలతో ప్రజలను ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరాచకపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రజలందరీ ఆశీర్వదంతో 2024 తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఘంటాపథంగా చెప్పారు. అక్రమంగా అరెస్ట్ చేయించిన చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలో బయటకు వస్తారని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో జరిగే ఎన్నికలు ఒక రౌడీకి, ఒక అభివృద్ధి ప్రధాతకు మధ్య జరగనున్నాయన్నారు. వైసిపి ఒత్తిడి తట్టుకోలేక అధికారులు నెల్లూరు వదిలి వెళ్లిపోవాలనే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారని... కానీ బాబు దృఢ సంకల్పంతో బలమైన నమ్మకంతో ఉన్నారన్నారు. 2024లో మాజీ మంత్రి నారాయణ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,16వ డివిజన్ టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## సోదరుని ఆరోగ్యం కోసం జోలే పట్టిన.. చెల్లెళ్లు!



**నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పట్టుమని 18 ఏళ్లు కూడా లేని ఓ కుర్రాడు వింత జ్వరంతో బాధపడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు. దాతలు సకాలంలో స్పందిస్తే అతనికి నూరేళ్ల జీవితాన్ని అందించవచ్చు.. పూర్తి వివరాలు... నెల్లూరు జిల్లా పొదలకూరు మండ లం యాదవ వీధికు చెందిన పృధ్వీ హేమఛరణ్ గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా పొదలకూరు, నెల్లూరు లో పలు హాస్పిటల్స్ లో వైద్యం చేయించినా జ్వరం తగ్గకపోగా, చెన్నై లోని వెళ్లూరు సిఎంసి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం అడ్మిట్ అయ్యారు. ఇప్పటి వరకు వైద్యం కోసం సుమారు 3 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. కానీ పృధ్వీ ఆరోగ్యం ఏమాత్రం మెరుగుపడలేదు. ప్రతిరోజూ అతనికి 20 గంటల పాటు జ్వరం వస్తుందని, అతని ఆరోగ్య పరిస్థితి డాక్టర్లకు సైతం అర్థం కావడం లేదని కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు. చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో దాతల సహకారం కోసం ఆ కుటుంబం ఎదురు చోస్తోంది. ఈ తరుణంలో అతని సోదరి పొదలకూరు లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.. అన్న ఆరోగ్యం పట్ల ఆందోళన చెందిన ఆమె తన ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి స్థానిక నిమ్మకాయల మార్కెట్ వద్ద పరిచయస్తులను కలిసి తమకు సాయం చేయాలంటూ ప్రాధేయ పడుతుండడం చూపరులను కలిచి వేసింది. చదువుకుంటున్న ఆడపిల్లలు ఇలా సోదరుడి ఆరోగ్యం కోసం తెలిసిన వాళ్లందరి దగ్గర చేయి చాచి ఆర్జించడం మనసుకు ఓకింత బాధాకరమైన విషయమే. ఆ కుటుంబానికి సహాయం చేయాలనుకునే వారు ఫోన్ పే 9666897512 నంబర్ కు తమ సహాయాన్ని అందజేయవలసినదిగా కుటుంబ సభ్యులు కోరారు.

# గుడ్డి ప్రభుత్వం...కళ్లు తెరిపించాలి




**(మొదటిపేజీ తరువాయి)**
చంద్రబాబును అక్రమంగా కేసులో ఇరికించి జైలుకు పంపిందని దుయ్యబ ట్టారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా చంద్రబాబు నాయుడు కి మద్దతుగా.జగనాసుర చీకటి పాలనకు నిరసనగా. కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమంలో భాగంగా.పట్టణంలోని పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులతో కలసి కళ్లకు గంతలు కట్టుకుని 'నిజం గెలవాలి' అని గట్టిగా అరచి నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిద్దామన్నారు. మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు తో పాటు అన్ని వరా ్గల వారు ఈ రాక్షస పాలనలో పీడింపబడి మార్పును కోరుతున్నా రని తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాష్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుంది ని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్గి నిప్పులాంటి నికార్సట్కన ప్రజా సేవకుడని, అలాంటి ప్రపంచ మేధావిని దోపిడీపై ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులు పైగా జైలులో ఉంచిన సంఘటన చెప్పడానికే బాధాకరంగా ఉందన్నారు. గొడ్డలి పోటుతో బాబాయిని హత్య చేసిన కేసులో నిజాలను వెలికితీయటానికి ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టిన చరిత్ర హీనులు వైసీపీ వారిని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్ ని చూసి నవ్వే పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్ అండ్ కో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దిగజార్చరని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన తుది దశకు చేరిందని, ప్రజలందరూ చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పడం కోసం ఎదురుచూ స్తున్నారన్నారు. క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణుల ముందు వైసీపీ ఆటలు ఇంకా సాగవని కళ్ళకు గంతలు కట్టుకొని నిజమే గెలవాలని తాడేపల్లి ప్యాలస్ కు మన నినాదాలు వినిపిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణం మండలం పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి,మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, శ్రీదేవి,శు భరత్నమ్మ, లక్ష్మీ, సుధ,ఇశ్రాయేలు కుమార్, రహీమ్, యువత సునీల్, సందీప్, పార్వతయ్య,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 30 అక్టోబర్ 2023

# బొజ్జల సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ అజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు మరో 26 మందిపై అట్రాసిటీ కేసులు నమోదు చేశారు.శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. శ్రీకాళహస్తి టూ టౌన్ సిఐ అజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు బొజ్జల సుధీర్ రెడ్డితో పాటు మరో 26 మందిపై అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. జగనాసుర దహనం ఎక్కడో మారుమూర పల్లెలో చేస్తుంటే సిఐ అజయ్ కుమార్ అడ్డుకుని నిర్వహిస్తున్న వారిని బూతులు తిట్టారు. ఇళ్ల వద్దకు వెళ్లి బూతులు తిట్టడం ఎంత వరకు సమంజమని శనివారం మధ్యాహ్నం సిఐని బొజ్జల సుధీర్ రెడ్డి టెలిఫోన్లో ప్రశ్నించారు. దీంతో పోలీస్ స్టేషన్‌కు వస్తే తేల్చుకుందామని సీఐ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పీఎస్ ముందు సుధీర్ రెడ్డి, ఆయన అనుచరులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న తిరుపతి అర్బన్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి స్టేషన్‌కు వచ్చి వారికి సర్ది చెప్పడంతో సిఐపై బొజ్జల సుధీర్ ఫిర్యాదు చేశారు. దీంతో సీఐపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, అర్ధ రాత్రి బొజ్జలతో పాటు 26 మందిపై పోలీసులు అట్రాసిటీ కేసు పెట్టారు.

# శ్రీకాళహస్తి గడ్డ జనసేన అడ్డా





**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆదివారం భారీ ఎత్తున వేల మంది జనసైనికులు, నాయకులు, వీర మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. "జనసేన విజయ యాత్ర ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్ అనే నినాదంతో ఇంటింటికీ వెళ్లి ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను తెలియజేస్తూ, వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కు ఆశీర్వదించాలని ప్రచారం లో భాగంగా మొదటి రోజు కార్యక్రమం భారీ ఎత్తున శ్రీకాళహస్తి పట్టణం ఏపీ సీడ్స్ సర్కిల్ నుండి నాలుగు మాడ వీధులు మీదుగా దాదాపు 3 కి. మీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికల్లో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంకు దిశ నిర్దేశం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గం నాలుగు మండలాల నుండి వేల సంఖ్యలో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# రక్తదాతలే ..ప్రాణదాతలు : డీఎస్పీ

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరు పేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల సంస్మర ణ వారోత్సవాలను పురస్కరిం చుకొని శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణం లో జరిగిన ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పీ రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు, పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేస్తున్నారు

# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీని ప్రజలలోకి తీసుకువెళ్లాలి

- క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిలే ఎన్నికలలో కీలకం
- రాబోయే ఆరు నెలల కాలం ఎంతో అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలి .
- దొంగ ఓట్లు చేర్పులపై నిఘా పెంచాలి........పులివర్తి సుధా రెడ్డి
- చంద్రగిరి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే చెవన్న దొంగ ఓట్ల పైన ఆధారపడ్డాడు...
- ప్రజల నుంచి ప్రజా వ్యతిరేకత రావడంతో ఇంక దొంగ ఓట్లు తో గెలుద్దాం అనే భ్రమలో ఉన్న ఎమ్మెల్యే చెవన్న



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలలోకి పూర్తిగా తీసుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిసతీమణి సుధా రెడ్డి అన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహణపై చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలతో విడివిడిగా పాకాల మండలం లో సుధా రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ ,యూనిట్ ,బూత్ ఇన్చార్జీలు 2024 ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఆరు నెలల



కాలం ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలలో అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయించాలని అదే సమయంలో దొంగ ఓట్ల నమోదు ప్రక్రియ పైన ఓ కన్నుసి ఉంచాలన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నరు.వైసీపీ రాక్షసులు టక్కు టమారా మాయాజాల విద్యలలో ఆరితేరిన వారని, అలాంటి రాక్షసులతో మనం పోరాడుతున్నామన్న విషయం మరిచి పోకూడదన్నారు. సమిష్టిగా పోరాడితే విజయం తథ్యమని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో అతి దారుణమైన రాజకీయ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తరీ తిరిగి మనపైనే కేసులు నమోదు చేస్తున్నారు అని గుర్తు చేశారు. ఓటరు జాబితాలు మరియు సవరణలపై గ్రామంలో బూత్ కన్వీనర్ మరియు సెక్షన్ ఇంచార్జులు సంయుక్తంగా సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. మహానాడు సందర్భంగా పార్టీ అధినేత విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను అన్ని వర్గాలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి ఏయే పథకాలు వర్తించనున్నా యో తెలియ చెప్పాలన్నా రు. అధినాయకుడు చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతికి పాల్పడకపోయినా, ఎఫ్ ఐ ఆర్ నందు పేరు నమోదు కాకపోయినా అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించి వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న తీరును ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. వైసిపి వారు ఎలాంటి అనుమానపు పని చేస్తూ ఉండిన తమ దృష్టికి తీసుకొని రావాలని సుధా రెడ్డి కోరారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల క్లస్టర్, యూనిట్ ,బూత్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని సీఎం జగన్ ఖూని చేశారు

- **టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**
- **కళ్ళు తెరిపిద్దాం -నిజమే గెలవాలి**
- **వైసిపి రాక్షస పాలకుల అరాచకాలను ప్రజలకు వివరిద్దాం**
- **పాలన ముసుగులో వైసిపి చూపుతున్న కరత్వం**
- **పది సంవత్సరాలు బెయిలు తో బయట ఉండటం వ్యవస్థల మేనేజ్మెంట్ లో భాగమే**
- **సిబిఐ అధికారులపైనే కేసు పెట్టిన చరిత్ర హీనులు వైసిపి వారు**
- **ప్రజాస్వామ్యాన్ని జగన్ ఖూని చేశారు**



**కళ్ళకు గంతలు కట్టుకునే నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రజాస్వామ్యాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి , వైకాపా నాయకులు ఖూని చేశారు అని వైసిపి రాక్షసుల కళ్ళు తెరిపిద్దాం నిజమే గెలవాలి అంటూ ఆదివారం రాత్రి చంద్రగిరిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, కళ్ళకు గంతలు కట్టుకొని నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి ఐదు నిమిషాల పాటు గట్టిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలకులు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరిద్దామన్నారు. మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు తో పాటు అన్ని వర్గాల వారు ఈ రాక్షస పాలనలో పీడింపబడి మార్పును కోరుతున్నారని తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాష్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్గి నిప్పులాంటి నికార్సట్కన ప్రజా సేవకుడని, అలాంటి ప్రపంచ మేధావిని దోపిడీపై ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులు పైగా జైలులో ఉంచిన సంఘటన చెప్పడానికే బాధాకరంగా ఉందన్నారు. గొడ్డలి పోటుతో బాబాయిని హత్య చేసిన కేసులో నిజాలను వెలికితీయటానికి ఢిల్లీ నుంచి వచ్చిన సిబిఐ అధికారులపైనే కేసులు పెట్టిన చరిత్ర హీనులు వైసీపీ వారిని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్ ని చూసి నవ్వే పరిస్థితికి ముఖ్యమంత్రి జగన్ అండ్ కో వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దిగజార్చారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన తుది దశకు చేరిందని, ప్రజలందరూ చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పడం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణుల ముందు వైసీపీ ఆటలు ఇంకా సాగవని కళ్ళకు గంతలు కట్టుకొని నిజమే గెలవాలని తాడేపల్లి ప్యాలస్ కు మన నినాదాలు వినిపిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 30 అక్టోబర్ 2023

# బ్రిటీష్ కాలాన్ని తలపిస్తోన్న వైసీపీ పాలన




- నెల్లూరు 16వ డివిజన్‌లో కళ్ళకు గంతులు కట్టుకొని టీడీపీ శ్రేణుల వినూత్న నిరసన
- బాబుని కుట్రపూరితంగా అరెస్ట్ చేశారు గానీ... ఇంతవరకు చూపని ఏ సాక్ష్యం
- వైసీపీ వైఖరిపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

**నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న పరిపాలన అలనాటి బ్రిటీష్ కాలాన్ని తలపిస్తోందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. ఆదివారం నెల్లూరు నగరంలోని 16వ డివిజన్‌లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ శ్రేణులతో కలిసి నారాయణ కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్ద పీఠ వేసి శాంతియుత పాలన సాగించిందని చెప్పారు. కానీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం అరాచకానికి అగ్రస్థానం వేస్తూ అవినీతిపాలనతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. టీడీపీ ఎప్పుడు శాంతియుతంగానే పోరాటాలు చేస్తుందని తెలిపారు. ప్రజల ఆశీర్వదంతో 2024లో టీడీపీ విజయం సాధించబోతుందని ఆయన తెలియజేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ జగన్ పైశాచిక ఆనందం కోసం కుట్రపూరితంగా చంద్రబాబుని అరెస్ట్ చేశారుగాని... ఇంతవరకు ఒక సాక్ష్యాన్ని నిరూపించక కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. జైలులో బాబుని ఇబ్బందులకు గురి చేయడం సరికాదని హితవు పలికారు. ఇకనైన తప్పుని సరిదిద్దుకోవాలని సూచించారు. జగన్, అనీల్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు నేల, ఆకాశాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. త్వరలో టీడీపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# ఆటోరంగ కార్మికులను ఆదుకోండి

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సొంతకాళ్లపై నిలబడి బతుకుతున్న ఆటోరంగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు గోపి నాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలో స్థానిక ఆటోనగర్ యూనియన్ కార్యాలయంలో ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి నాయుడు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సుమారు 500 కుటుంబాలు ఆటో మెకానిక్ కార్మికులుగా జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అయితే ఏ ఒక్క కుటుంబానికి కూడా సొంతిళ్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా పాలకులు మారుతున్నారనీ, సొంతింటి కల నెరవేరిస్తామని హామీలు ఇస్తున్నారే తప్పా ఆచరణలో మాత్రం పెట్టడం లేదని వాపోయారు. రెక్కాడితే కాని డొక్కాడని బతుకులు మావనీ, రాజకీయ నాయకులు ఓటు బ్యాంకుగా మమల్ని వాడుకుంటుండటం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే




బియ్యపు మాధుసూదన్ రెడ్డికి దృష్టికి ఆటో రంగ కార్మికుల సమస్యలను తీసుకెళ్లామని, ఆయన పెద్ద మనసుతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మోహన్, ముని గోపాల్, సాదిక్ బేగ్, సుబ్రమణ్యం, తిరుపాల్ రెడ్డి, గోపాల్, మీర్జాన్ బేగ్ చిరంజీవులు, చెంగల్ రాయలు, మునికృష్ణ, గోపి, మని నాయుడు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయము పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయండి



- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

**శ్రీకాళహస్తీ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధం దేవాలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయము పునర్నిర్మాణ పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేవీ సాగర్ బాబు ఇంజనీరింగ్ శాఖ అధికారులు పరిశీలించారు.దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో వెలసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకి అనుబంధ దేవాలయమైన పురాణ ప్రసిద్ధమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు గురించి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేవీ సాగర్ బాబు పునర్నిర్మాణ ఆధునీకరణ పనులను శరవేగంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ఇప్పటికే ఆలయ పునర్నిర్మాణ పనుల్లో జరిగిన జాప్యాన్ని నివారిస్తూ ఇకపై ప్రతిరోజు యుద్ధ ప్రాతిపదికంగా పనులను నిర్వహించాలని ఆదేశించారు.15 లేయర్లు నిర్మాణ పనులకు సంబంధించిన టెక్నికల్ అనుమతులు లభించాయి కాబట్టి ఎలాంటి జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ఇక ఎలాంటి పరిస్థితుల్లోనూ జాప్యానికి తావు లేకుండా పనులను శరవేగంగా చేయాలని కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. ప్రస్తుతం ఐదవ లేయర్ పనులు పూర్తి అయ్యింది కాబట్టి మిగతా లేయర్లు పనులను విభజించుకుని మూడు లేయర్లు పనులును విభజించుకుని మొత్తం 15 లేయర్లు పనులను వేగవంతం చెయ్యకపోతే రాబోయే రోజుల్లో కుంభాభిషేకం సమయానికి పూర్తి కాదని అధికారులకు కాంట్రాక్టుకు తెలియజేశారు. అదేవిధంగా 15 లేయర్లకు సంబంధించి రాతి బండలను స్కిట్ కాలేజ్ వద్ద చేరవేసి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. అదేవిధంగా పునర్మాణ పనులను దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు పూర్తిగా ప్రతిరోజు పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న పాత రాతిబండలు రబ్బిస్ యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని లోబావి నందు చేర్చాలని అధికారులకు ఆదేశం ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు జరిగిన జాప్యాని పునరావృతం అయితే కాంట్రాక్టర్ పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈవో ద్వారా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు సరిపోవడం లేదు శిల్పి కార్మికులను కూడా పెంచి పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేవీ సాగర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నం, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ కిషోర్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, సపతి కుమార్, కాంట్రాక్టర్లు యువ కిషోర్, విజయ భాస్కర్ రెడ్డి, మరియు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిజం గెలవాలి చంద్రబాబు కి వేసిన సంకెళ్లు బద్దలు అవ్వాలి

- నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున.

**చిట్టమూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నిజం గెలవాలని చిట్టమూరు మండలం ఈశ్వరవాకలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి,మహాజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు యల్లసిరి నాగార్జున ఆధ్వర్యంలో జగనాసుర చీకటి పాలనకు నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు నిజం గెలవాలని నినదిస్తూ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేస్తూ, రాజ్యాంగ విలువలను దిగజార్చి,ప్రజా సంపదను దోపిడీ చేసి,రాష్ట్ర ప్రజలను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేస్తుంటే ప్రజల తరపున పోరాటాలు చేస్తున్న చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. ప్రజాక్షేత్రంలో తెదేపాకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక, రాజకీయంగా ఎదుర్కోలేక వ్యవస్థలను మేనేజ్ చేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిసి బాబును జైల్లోనే చంపేందుకు కూడా జగన్ మోహన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.బాబుకు హాని జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సివస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, సుబ్బయ్య,కిష్టయ్య, ముత్యాలయ్య,పోలయ్య,అయ్యప్ప,పరుశురాం,హేమంత్,లోకేష్, సుబ్రమణ్యం,సునీల్ సబ్బిర్ పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యం పై అవగాహన అవసరం



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సరైన అవగాహన కల్పిస్తూ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని ఏడిఏ గోపీనాయక్ తెలిపారు. నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలు, అన్నమేడు గ్రామాలలో ఆదివారం నాడు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ గోపి నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పట్ల ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపేలా వారికి సరైన అవగాహన కల్పిస్తూ మరియు రైతులకు అందుబాటులో ఉంటూ సహకరించాలని కోరారు. జిల్లా యాంకర్ రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణం తక్కువ పెట్టుబడి ఎక్కువ పంటలు ఎక్కువ ఆదాయం వచ్చేలా ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, డిపి మోడల్ లపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. టెక్నికల్ ఏవో చెంచు రెడ్డి మాట్లాడుతూ రైతులను మొదటగా 20 సెంట్లు తో ప్రకృతి సేద్యం మొదలుపెట్టి తరువాత పూర్తి విస్తీర్ణంలోకి మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎం ఎం టి వీరరాఘయ్య మాస్టర్ ట్రైనర్ తిరుమల నాయుడుపేట చిట్టమూరు మండలాల ఇన్చార్జులు సబ్ డివిజన్ యాంకర్లు ధనలక్ష్మి మొదలగు సహాయకులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
సోమవారం 30 అక్టోబర్ 2023

# జగనాసుర చీకటి పాలనను అంతమొందించాలి

▶▶ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో జగనాసుర చీకటి పాలనను అంతమొందించాలని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపులో జగనాసుర చీకట పాలనకు నిరసనగా కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళకు గంతలు కట్టుకొని చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిజం గెలవాలి సైకో రెడ్డి కళ్ళు తెరవాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసిపి అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి,తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్ ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, బిరదవాడ నారాయణ, మొండెం బాబు ,పట్టణ ప్రధాన కార్యదర్శి నానా బాల సుబ్బారావు తెలుగు యువత నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి మైలారి రాజశేఖర్ ,జివిఆర్ నాయుడు తెలుగు యువత ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్,దాసరి సాధికారిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమిడి సెట్టి వెంకటేశ్వర్లు మల్లాం రవి ,పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు రహమాన్ ఖలీల్, సాధారీ ఈశ్వరయ్య, ముసునూరు శ్రీనివాసులు,పారిచర్ల శీను ,తిరుపతి పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు చెంబెటి సుజాతమ్మ, భవాని, కృష్ణవేణమ్మ బందిలి లక్ష్మి, కంటేపల్లి శ్రీనివాసులు గుంటపూడి రమణయ్య, తిరుమల ,సుమన్,



**కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

బల్లి ముత్యాలయ్య,గోనుబాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఘనతకు చరిత్రే సాక్ష్యం

▶▶ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ముమ్మాటికిరాజకీయ కుట్రే

▶▶ వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్



**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కారణంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 25 సంవత్సరాల ట్రాన్స్ఫార్మింగ్ లైవ్ కార్యక్రమంలో సీనియర్ నాయకులతో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ పాల్గొన్నారు. సైబర్ టవర్స్ నిర్మించి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గచ్చిబౌలి స్టేడియంలో చంద్రబాబుకి కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి తేదేపా సీనియర్ నేత మస్తాన్ యాదవ్ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో ,నందమూరి కుటుంబసభ్యులతో పాటు ఐటీ ఉద్యోగులుతో కలిసి పాల్గొన్నారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను, నిర్మాత బండ్ల గణేష్ , మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాచంద్రబాబును జైల్లో పెట్టడాన్ని ఆయనతో మాట్లాడుతూ చంద్రబాబు దేవుడు అని, తెలుగువాడిగా పుట్టడం నేరమాఅని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు కాదని, ఒక బ్రాండ్ అని ప్రశంసలు కురిపించారు. హైటెక్ సిటీ.. హైదరాబాద్ సిగలో కలికితురాయి. 1998లో హైటెక్ సిటీకి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంకురార్పణ చేశారు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మస్తాన్ యాదవ్ అన్నారు. ఇప్పుడిది హైదరాబాద్ మహానగరంలో ఐటీ సంస్థలకు ఓ బాస్ గా మారిందని. హైటెక్ సిటీని నిర్మించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా ఆదివారం ఐటీ ఉద్యోగులు 'సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సెర్ట్' పేరుతో హైటెక్ సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం, చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నిలవడం ఆయన అక్రమ అరుస్తుంది ప్రపంచానికి తెలపడం సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 25 ఏళ్ల క్రితమే 'విజన్-2020' నినాదంతో ఉమ్మడి ఏపీలో ఐటీ రంగానికి పురుడు పోసిన చంద్రబాబు దార్శనికత అని అన్నారు. హైటెక్ సిటీ సృష్టికర్త చంద్రబాబుకు అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై 2 తెలుగు రాష్ట్రాల ప్రజలు, ఐటీ ఉద్యోగులు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు

## చంద్రబాబు ఘనతకు చరిత్రే సాక్ష్యం..

సుమారు 25 ఏళ్ల క్రితం మన దేశంలోఐటీ పేరెత్తితే బెంగళూరు నగరమే గుర్తుకొచ్చేది. ఆ సమయానికి హైదరాబాద్ పేరు దాని దరిదాపుల్లో కూడా లేదు. ఇంజనీరింగ్ పూర్తిచేసిన వారు సాఫ్ట్ వేర్ ఉద్యోగం కోసం బెంగళూరుకు వెళ్లాల్సి వచ్చేదని. అలాంటి సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నారు. 1997 మార్చిలో సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారతదేశానికి వచ్చారు. చంద్రబాబు నాయుడు.. బిల్‌గేట్స్ అపాయింట్మెంట్ తీసుకొని తన విజన్ గురించి ఆయనకు వివరించారు అని. ఒక రాజకీయ నాయకుడికి ఇలాంటి విజన్, ఐటీ, సాంకేతిక రంగాల మీద శ్రద్ధ, అవగాహన ఉండటం చూసి బిల్ గేట్స్ ఆశ్చర్యపోయారు అని. ఆంధ్రప్రదేశ్ లో మైక్రోసాఫ్ట్ సంస్థ కార్యాలయం ఏర్పాటుకు బిల్ గేట్స్ అంగీకారం తెలిపారు. అప్పటికి అమెరికాలో మైక్రోసాఫ్ట్ ప్రధాన కార్యాలయం తప్ప ప్రపంచంలో మరెక్కడా దాని ఆఫీసు లేదు. అదే సంవత్సరం (1997) 'విజన్ 2020' డాక్యుమెంట్ తయారీకి 14 టాస్క్ ఫోర్స్ లను చంద్రబాబు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ శివారులో హైటెక్ సిటీని కట్టేందుకు రెడీ అయ్యారు. హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ సిటీ'%ా% దీన్నే మనం ఇప్పుడు షార్ట్ కట్ లో 'హైటెక్ సిటీ' అని పిలుస్తున్నాం అని. హైటెక్ పేరుతో ఒక బిల్డింగ్ కట్టేస్తే. అందులో వచ్చే నాలుగు కంపెనీలతో రాష్ట్రానికి ఒరిగేదేంటి అని ప్రతిపక్షాలు ఆనాడు ఎగతాళి చేశాయి అని. దేనికైనా చేతల్లోనే సమాధానం చెప్పే అలవాటున్న చంద్రబాబు నాయుడు దేనిని. హైటెక్ సిటీలో సైబర్ టవర్స్ పేరిట ఒక నిర్మాణం చేసి 1998 నవంబర్ 22న నాటి ప్రధానమంత్రి వాజ్‌పేయి చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఆ తర్వాత హైదరాబాద్ ముఖచిత్రం మారిపోయింది. మాట ఇచ్చినట్టుగానే 1999 ఫిబ్రవరి 28న హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ డెవలప్మెంట్ సెంటర్ ను బిల్ గేట్స్ ప్రారంభించారు. ఆ తర్వాత ఇన్ఫోటెక్, ఐబీఎం, జీఈ, విప్రో, టీసీఎస్, ఇన్ఫోసిస్, డెల్, ఒరాకిల్ వంటి ఎన్నో ఐటీ సంస్థలు హైటెక్ సిటీ చుట్టూరా వెలిశాయి. తెలుగునాట సామాజిక, ఆర్థిక పురోగతికి బీజం వేసిన హైటెక్ సిటీలోని సైబర్ టవర్స్ నగరానికి ఒక ఐకాన్ గా మారిపోయిందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ అని సైకో జగన్ లాగా అవినీతిపరుడు కాదని అభివృద్ధి అంటేనే చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. సైకో జగన్ జైలుకెళ్లడం ఖాయమన్నారు. చంద్రబాబు నిజాయితీపరుడు అని అక్రమంగా సైకో జగన్ అక్రమ కేసులు పెట్టి నిర్బంధించారని కడిగిన ఉద్యమంలో బయటకు వస్తారని అన్నారు. ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కలిశారు.







# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నారాయణ, కోటంరెడ్డి

**నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు మాగుంటలేఅవుట్‌లోని పీవీఆర్ కళ్యాణమండపంలో జరుగుతున్న రిసప్షన్ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు, నెల్లూరు నగర టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువరులైన శశాంక్, యమిని రిసప్షన్ వీక్షించారు. నారాయణ, కోటంరెడ్డిలు మనసారా నూతన వధువరులను ఆశీర్వదించారు.



ప్రజాప్రశ్న సోమవారం 30 అక్టోబర్ 2023

# క్రీడలతో మానసికోల్లాసం : మాజీ ఎమ్మెల్యే పాశం





- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.
- పట్టుదల, ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించవచ్చు.

**గ్రామీణ ప్రాంత క్రీడాకారుల . క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్పూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. ఆరోగ్యవంతమైన యువతను దేశానికి ఆదర్శంగా నిలవాలని. యువత ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లసానికి ఎంతో దోహదపడుతాయని, ప్రతి ఒక్కరూ క్రీడల ద్వారా శారీరక శ్రమ కలిగించాలని అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగాలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి చెందుతుందని సైకో పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని యువత గ్రహించి అభివృద్ధి చేసే చంద్రబాబు నాయుడు ఓటు వేసి గెలిపించాలని యువతను కోరారు .**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని నేడు కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ల రాకతో సంప్రదాయ క్రీడలు కనుమరుగయ్యాయన్నారు. శారీరక శ్రమ లేకపోతే ఆరోగ్యకరంగా ఉండలేమన్నారు. ఆరోగ్యవంతమైన యువతగా ఉండాలంటే క్రీడల్లో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. యువత ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు.గూడూరు మండల పరిధిలోని నెర్నూరు.గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నెర్నూరు యువత అధ్వర్యంలో యంగ్ స్టార్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ క్రికెట్ లీగ్ లో మొత్తం 16టీమ్ లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ నెర్నూరు . తిమ్మ సముద్రం జట్టుల మధ్య జరిగింది. విజేత గా నెర్నూరు జట్టు, రన్నర్ గా తిమ్మ సముద్రం జట్టు నిలిచాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. టోర్నమెంట్ నిర్వహకులను ఆధ అభినందించారు. అనంతరం విజేతలకు ట్రోఫీని అందించారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మీరయ్య, బలరామయ్య, క్రిష్టయ్య, సు శీనయ్య పాల్గొన్నారు.

# లక్షితపై దాడి చేసిన చిరుత జాడేది..?

- లక్షితపై దాడి చేసిన చిరుత జాడేది..?
- అటవీ శాఖకు సవాలుగా మారిన సమస్య



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుమల నడక మార్గాల్లో చిరుతల భయం భక్తులను వీడేలా లేదు. అలిపిరి నడక మార్గంలో చిరుతల అలజడిపై కొనసాగుతున్న నిఘా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈనెల 24, 25 న అలిపిరి నడక మార్గంలోని 7వ మైలు నుంచి నరసింహా స్వామి ఆలయం వరకు చిరుతలు ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరా ఇమేజెస్ బయటపెట్టాయి. నడక మార్గానికి దగ్గరగానే చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరా లో కనిపించిన చిరుతలు చాలా చోట్ల సందడి చేశాయి. రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల లోపు చిరుతలు సంచరిస్తూ ట్రాక్ కెమెరాల్లో చాలా చోట్లనే కనిపించాయి. దీంతో టీటీడీ భక్తులను అప్రమత్తం చేసింది. నడక మార్గంలో వచ్చే భక్తులను తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తోంది. మరోవైపు రెండు నడక మార్గాల్లో ఆంక్షలను యధావిధిగానే అమలు చేస్తుంది. అయితే గత ఆగస్టు 11న లక్షితపై దాడి చేసి చంపిన చిరుతను ఇప్పటిదాకా అటివిశాఖ గుర్తించలేక పోతోంది.నడక మార్గంలో ఆపరేషన్ కంటిన్యూ చేసి ఇప్పటిదాకా 6 చిరుతలను బంధించిన అటవీశాఖ బంధించిన 6 చిరుతల్లో రెండు చిరుతలు దట్టమైన అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టింది. ఒక చిరుతను తలకోన అటవీ ప్రాంతంలో మరో చిరుతను గుండ్ల బ్రహ్మేశ్వరం అడివి ప్రాంతంలో వదిలిపెట్టిన అటవీశాఖ ఒక చిరుతను విశాఖ జూకు తరలించి విముక్తి కల్పించింది. ప్రస్తుతం తిరుపతి జూ లో ఉన్న మూడు చిరుతల్లో రెండు చిరుతలకు కొరపళ్లు లేకపోవడంతో జూ లో ఉంచాలని కూడా నిర్ణయం తీసుకుంది. మరో చిరుత ను అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేందుకు సిద్ధమైంది. అయితే జూలో ఉన్న మూడు చిరుతల్లో లక్షితపై దాడి చేసిన చిరుత ఉందేమోనన్న అనుమానంతో నమూనాలు సేకరించి పరీక్షలకు పంపింది.ఇప్పటిదాకా రాని రిపోర్ట్ లుతో పరేషాన్ అవుతున్న అటవీశాఖ లక్షితపై దాడి చేసిన చిరుతను నిర్ధారించలేకపోతోంది. తిరుపతి జూలోనే ఉన్న మూడు చిరుతలను ఉంచి వాటి ఆలనా పాలనా చూస్తోంది. అయితే గత వారం రోజులుగా నడకమార్గానికి దగ్గర్లోనే సంచరిస్తున్న చిరుతలు, ఎలుగుబంట్లు పై నిఘా పెంచిన అటవీశాఖ సిబ్బంది ట్రాప్ కెమెరాల్లో లభించిన ఇమేజెస్ ద్వారా చిరుతల కదలికలు గుర్తించే పనిలో ఉంది. ఆయా లొకేషన్లలో బోన్లు ఏర్పాటు చేసింది. అందుబాటులో ఉన్న 10 బోన్లను సిద్దంగా ఉంచుకున్న అటవీ శాఖ నడక మార్గంలో చిరుతల సంచారం పై క్లోజ్ గా మానిటరింగ్ చేస్తోంది. నడకమార్గానికి ఇరువైపులా 200 వందల మీటర్ల దాకా నిఘా కొనసాగిస్తోంది. నడక మార్గంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ కూడా హెచ్చరిస్తోంది. అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గాల్లో యధావిధిగానే ఆంక్షలను టీటీడీ అమలు చేస్తోంది.



# నిజాన్ని గెలిపిద్దాం రాష్ట్రాన్ని కాపాడు కుందాం

- పులివర్తి సుధా రెడ్డి

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పులివర్తి సుధా రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకొని నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఐదు నిమిషాల పాటు నినాదాలు చేస్తూ నిజం గెలవాలి. నిజమే గెలవాలి అంటూ. పాకాల మండలంలో కార్యకర్తలతో కలిసి నినాదాలు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న, అక్రమాలను అడ్డుకునేందుకు నాని ప్రయత్నిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే రాక్షస పాలనకు,బెదిరింపులకు కార్యకర్తలు బలవుతున్నారని సుధా రెడ్డి తెలిపారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారిని దౌర్జన్యాలతో హింసించటం వైసిపి వారికి సరదా అయిపోయిందని విమర్శించారు. పాలన ముసుగులో వైసిపి వికృత శాస్టలతో క్రూరత్వం చూపిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ వుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవకుడని, వైసిపి దోపిడీనీ ప్రశ్నించినందుకు ఎలాంటి ఆధారాలు లేని కేసులలో అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులు పైగా జైలులో ఉంచిన సంఘటన చెప్పడానికే బాధాకరంగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానికి వస్తున్న ఆదరణ అభిమానాన్ని చూసి ఓర్వలేని చంద్రగిరి ఎమ్మెల్యే నానితోపాటు నానికి అండగా నిలిచిన కార్యకర్తలను అక్రమ కేసులతో భయపెట్టాలని పెద్దమనిషి ముసుగులో వందల వేల కోట్లకు పడగలెత్తిన చంద్రగిరి ఎమ్మెల్యే దైవ భక్తి పేరుతో నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వందల వేల కోట్ల అక్రమ సంపాదనే దేయంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని దోచుకుంటున్న ఎమ్మెల్యే అరాచక రాక్షస పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందని ప్రతి అక్రమ రూపాయికి లెక్క కట్టాల్సిందేనని సుధా రెడ్డి అన్నారు%ి% ప్రజలు చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ గెలిపించాలని కళ్ళకు గంతలు కట్టుకొని నిజమే గెలవాలని చంద్రగిరి ఎమ్మెల్యే నాటకాలకు తెరపడే రోజు దగ్గరలోనే ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# దళిత ఆత్మబంధువు యాత్ర మండల, జిల్లా కన్వీనర్లను ఎంపిక



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరంలోని స్థానిక ఏపీ టూరిజం హెూటల్ నందు ఆదివారం మీ గడపకు దళిత ఆత్మబంధువు యాత్ర అనే శీర్షిక ప్రధానంగా తమ అజెండా మొదలు పెడుతున్న దళిత ఆత్మబంధువు రాష్ట్ర కన్వీనర్ కొప్పాల రఘు సారథ్యంలో తొలితగా రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా కమిటీలు, మండల కమిటీలను నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దళిత బహుజన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తమ మొదటి అజెండాగా ప్రజల్లోకి వెళుతున్న తరుణంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాల నందు చేయబోయే యాత్రకు సంబంధించి మొదటిగా నెల్లూరు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ కమిటీ కన్వీనర్ గా దుడ్డు రమేష్ బాబు, నాయుడుపేట మండల కన్వీనర్ గా ఇమ్మిల శెట్టి సుభాషిని, తోటపల్లి గూడూరు మండల కన్వీనర్ గా ఆత్మకూరు రవీంద్ర ఠాగూర్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా బహుజన అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి కావలసిన కార్యాచరణను తమ మీ గడపకు దళిత ఆత్మబంధువు యాత్రలో మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే తన కార్యాచరణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వివరించారు. అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజల సహకారం కూడా తమకు ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా ఎదిగినప్పుడే సామాజిక న్యాయం, విలువల గౌరవం దక్కుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత ఆత్మబంధువు యాత్ర కార్యనిర్వాహక జిల్లా కమిటీ సభ్యులు, న్యాయవాదులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.